క్లుప్తంగా

పాకాలలో బర్డ్ వాక్



ఖానాపురం: మండలంలోని పాకాల అటవీ ప్రాంతంలో శనివారం బర్డ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. హైదరాబాద్, బర్డింగ్‌పాల్ ఆధ్వర్యంలో బర్డ్‌వాక్ కార్యక్రమాన్ని చేపట్టగా హైదరాబాద్, తదితర ప్రాంతాలకు చెందిన 60 మంది వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు అటవీ ప్రాంతంలో ఉన్న పక్షుల వివరాలు గుర్తించనున్నారు. సర్వేద్వారా గుర్తించిన పక్షుల వివరాలు వరల్డ్ చెక్‌లిస్ట్ యాప్‌లో పొందుపర్చనున్నట్లు వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్స్ శ్రీరాంరెడ్డి, ఫణికృష్ణ, రవి, కల్యాణ్, హరికృష్ణ తదితరులు తెలిపారు.

పక్షులపై విషప్రయోగం



రాయపర్తి: పక్షులపై విషప్రయోగం చేయడంతో సుమారు 15పక్షులు మృత్యువాతపడ్డాయి. మండలంలోని సన్నూరు గ్రామస్తులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు(వేటగాళ్లు) పక్షులు చెట్లపై ఏర్పాటు చేసుకున్న గూళ్లలో విషం కలిపిన విత్తనాలను(గింజలను) వేయడంతో కోకిల తోపాటు రంగురంగుల పిట్టలు అక్కడిక్కడే మృతిచెందాయి. రంగురంగుల పక్షులు కుప్పలుగా పడిపోవడంతో ఆవేదన చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పక్షులపై ఎవరూ విషప్రయోగం చేయకుండా, వేటాడకుండా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో మహిళ మృతదేహం

నెక్కొండ : ఎస్సారెస్పీ కెనాల్‌లో సుమారు 25 ఏళ్ల వయస్కురాలైన గుర్తు తెలియని మహిళ మృతదేహం కొట్టుకొచ్చింది. ఈ ఘటన మండలంలోని బొల్లికొండలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై జానీపాషా కథనం ప్రకారం .. గ్రామంలోని తాటికుంట పక్కనున్న ఎస్సారెస్పీ కెనాల్‌లో మహిళ మృతదేహం కనిపించగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. గ్రామ కార్యదర్శి పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. మృతురాలి ఎడమ చేతిపై ఇంగ్లీష్‌లో ×ఎంꀀ ఆకారంలో టాటూ ఉందని తెలిపారు. మృతదేహం గురించి తెలిసిన వ్యక్తులు సెల్ నంబర్ 8712685236, 8712685026ల్లో సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

చెన్నారావుపేట : మైనర్ బాలికపై అత్యాచారానికి యత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని చిర్రకుంట తండాకు చెందిన బానోతు ఈరు మండలానికి చెందిన బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నర్సంపేట రూరల్ : పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి రూ.1640 నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఆరుగురిని అరెస్ట్ చేశారు. నర్సంపేట టౌన్ సీఐ రమణామూర్తి కథనం ప్రకారం.. మండలంలోని ముత్తోజిపేటలోని కీసరి శ్రీనివాస్ నివాసంలో దాడి చేసి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో కీసరి శ్రీను, అఖిల్‌పాషా, గోదారి సదానందం, నంద్యాల సుధాకర్, అక్బర్ పాషా, కీసరి రవీందర్ ఉన్నారు. దాడిలో పోలీసులు రమేశ్, శ్రీనివాస్, రవి, జగనాథం, చిరంజీవి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

గీసుకొండ : మండలంలోని మనుగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి సహకారంతో చైతన్యశ్రీ నర్సింగ్ హోం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి డాక్టర్ శోభారాణి, డాక్టర్ శివప్రసాద్ ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

డీఎన్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా అరుణ్



వర్ధన్నపేట : డీఎన్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మునిగాల అరుణ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడారు. ఉద్యమాల పట్ల అవగాహన ఉన్న తనను పట్టణ అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

దరఖాస్తుల సవరణలో వేగం పెంచండి



రాయపర్తి : పెర్కవేడులో దరఖాస్తులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ రాంరెడ్డి



చెన్నారావుపేట : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీపీఓ కల్పన

రాయపర్తి : ప్రజాపాలన దరఖాస్తుల సవరణలో వేగం పెంచాలని జెడ్పీ సీఈఓ రాంరెడ్డి ఆదేశించారు. మండలంలోని పెర్కవేడు, రాయపర్తి గ్రామాల్లో గ్యాస్ సబ్సిడీ కోసం అందిన దరఖాస్తుల సవరణను శనివారం ఆయన పరిశీలించి సూచనలు చేశారు. దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను, అవసరమైన ఇతర సమాచారాన్ని నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్‌నాయక్, ఎంపీఓ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు ఆజ్మీరా వెంకటేశ్ నాయక్, రాకేశ్, కారోబార్‌లు రామచంద్రయ్య, గారె ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, వీఓఏ రమాదేవి పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని పర్వతగిరి, వడ్లకొండ గ్రామాల్లో శనివారం మహాలక్ష్మి స్కీం సర్వేను జెడ్పీ సీఈఓ రాంరెడ్డి పరిశీలించి మాట్లాడారు. గ్యాస్ కనెక్షన్ నంబర్, గ్యాస్ కంపెనీ పేరు తదితర వివరాలను సమగ్రంగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం పర్వతగిరిలోని శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి జీపీ కొత్త బిల్డింగ్‌లోకి మార్చాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సుశీల్‌కుమార్, సెక్రటరీ రఘు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, అమీనాబాద్, ఖాదర్‌పేట గ్రామాల్లో చేపట్టిన గ్యాస్ సబ్సిడీ దరఖాస్తుల సవరణను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు ఈగల భారతి, శ్రీధర్‌రాజు, రాధిక, కార్యదర్శులు రాజేందర్, రాజు, షకీల్, సురేశ్, వీరన్న పాల్గొన్నారు.



నల్లబెల్లి : రేలకుంటలో సర్వేను పరిశీలిస్తున్న ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు

సర్వేలో పారదర్శకత పాటించండి

నల్లబెల్లి : గృహజ్యోతి పథకంలో అందిన దరఖాస్తుల సర్వేలో పారదర్శకత పాటించాలని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్‌రావు ఆదేశించారు. మండలంలోని రేలకుంటలో చేపట్టిన గృహజ్యోతి పథకం దరఖాస్తుల సర్వేను శనివారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ మధుసూదన్‌రావు, ఏఈ రవళి, పంచాయతీ కార్యదర్శి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలో గృహజ్యోతి కార్యక్రమాన్ని ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్ పరిశీలించారు. దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ రామ్మోహన్, విద్యుత్ శాఖ ఏఈ తరుణ్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్, లైన్‌మెన్ వెంకన్న, కొమురయ్య, సిబ్బంది రాజేశ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రవికుమార్, నాయకులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

గీసుకొండ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మండలంలో పార్టీని బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ కోరారు. గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బూత్ సమ్మేళన్ పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 11 నుంచి 26 వరకు తలపెట్టిన బూత్ సమ్మేళన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నాయకులు రత్నం సతీశ్ షా, బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, వడ్డేపల్లి నర్సింహారావు, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్, పాల్గొన్నారు.

మెనూ అమలులో నిర్లక్ష్యం చేయొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ బాదావత్ విజేందర్

చెన్నారావుపేట : ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ అమలులో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీపీ బాదావత్ విజేందర్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, నూరు శాతం 10 జీపీఏతో ఉత్తీర్ణత సాధించేలా బోధించాలని చెప్పారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. తొలుత పాఠశాలల్లో మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీడీఓ భారతి, ఎంఈఓ రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాపమ్మ, ప్రభాకర్‌రావు, హెచ్ఎంలు సలీం, జయ, రవీందర్, ఈదునూరి రవీందర్‌రెడ్డి, కొంరయ్య, ఇంద్రయ్య, సురేందర్, రమేశ్, కుమారస్వామి, ఇంద్రసేనారెడ్డి, సీఆర్పీలు సంపత్, బాలు, హేమలత పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం



ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న మల్లేశం

దుగ్గొండి : మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పని చేస్తోందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుస్స మల్లేశం తెలిపారు. మండలంలోని రేకంపల్లిలో పొన్నం మొగిలి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా సంఘంలో సభ్యత్వం తీసుకున్న కార్మికులకు ఐడీ కార్డులు అందజేశారు. అనంతరం మల్లేశం మాట్లాడారు. సంఘం సభ్యుల ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి నరేశ్‌కుమార్ నాయుడు, చీఫ్ ప్రమోటర్ సోమయ్య, మండల అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన స్టూడెంట్ ఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాం



ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ, పే పాల్ ఆధ్వర్యంలో మూడు వారాల పాటు చేపట్టిన హ్యాండ్స్ హాన్ స్టూడెంట్ ఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. హ్యాండ్స్ హాన్ ప్రోగ్రాం ఐసీటీ ఏకీకరణలోని వివిధ సమస్యలను గుర్తించి విద్యార్థులకు పవర్ బీఐ, సాఫ్ట్ స్కిల్స్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జానకి, ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ వాహినిదేవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



చెన్నారావుపేట : సాయం అందజేస్తున్న నాయకులు



గీసుకొండ : సాయం అందజేస్తున్న కార్మికులు

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన మాదాసి ఎల్లస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ సభ్యులు రూ.10 వేలు, యువజ్యోతి యూత్ సభ్యులు క్వింటా బియ్యంతోపాటు రూ.1800 నగదు శనివారం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రం భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు బండారి సత్యం, నాయకులు వంగపండ్ల రాజు, సంపత్, భిక్షపతి, రంజిత్, సదానందం, మల్లయ్య, సాంబయ్య, గద్దల ప్రశాంత్, మాదాసి దేవేందర్, ఫెరోజ్, రాజు, రమేశ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కీమెన్ కుటుంబానికి..

గీసుకొండ : రైల్వే వరంగల్ సెక్షన్ యూనిట్–3 కీమెన్‌గా పని చేస్తూ ప్రమాదానికి గురై ఇటీవల మృతి చెందిన మండలంలోని కోనాయిమాకులకు చెందిన వల్లెపు రాజు కుటుంబానికి రైల్వే గుంటూరు డివిజన్ ట్రాక్‌మెన్ కార్మికులు రూ.30 వేలు, గుంటూరు బ్రాంచ్ సంఘ్ సెక్రటరీ రూ.5 వేలు సాయం అందజేశారు. వల్లెపు రాజు అకాల మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రసాద్, శాంతిబాబు, ప్రకాశ్, శంకర్, రఫీక్, బాలాజీ నాయక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా సూర్యప్రకాశ్ బాధ్యతల స్వీకరణ

వర్ధన్నపేట : సీఐగా జి.సూర్యప్రకాశ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్‌ను ప్రభుత్వం ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయగా ఆయన స్థానంలో సూర్యప్రకాశ్ బాధ్యతలు చేపట్టారు. సూర్యప్రకాశ్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్‌బీ విభాగంలో పని చేస్తూ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. సీఐకి వర్ధన్నపేట, జఫరగఢ్ ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, మహేందర్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. సీఐని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సన్మానించారు.

వదంతులను నమ్మొద్దు

రాయపర్తి : పిల్లలను ఎత్తుకెళ్తున్నారనే వదంతులను నమ్మొద్దని వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాశ్ కోరారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. సోషల్ మీడియాతో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్

నర్సంపేట రూరల్ : బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీ నాయకుడు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ మోర్తాల మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సత్యనారాయణ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మోహన్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న క్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

15న సేవాలాల్ జయంతి నిర్వహించాలి

ఖానాపురం : ఈనెల 15న మండలంలోని అన్ని తండాల్లో సేవాలాల్ జయంతి నిర్వహించాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జేతురాం నాయక్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఈనెల 15న ప్రభుత్వం సెలవు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సేవాలాల్ జయంతి వేడుకల నిర్వహణకు ఒక్కో నియోజకవర్గానికి రూ.2.50 లక్షలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నర్సంపేటలో జరగనున్న వేడుకలకు గిరిజనులు హాజరుకావాలని కోరారు.

బొడ్రాయి తిరుగు పండుగ

పర్వతగిరి : మండలంలోని బూర్గుమడ్లలో గతేడాది బొడ్రాయి ఏర్పాటు చేయగా గ్రామస్తులు శనివారం తిరుగు పండుగ నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో వెళ్లి బొడ్రాయికి జలాభిషేకం చేశారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన భవ్య ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ ఆధ్వర్యంలోని బృందం శనివారం పరామర్శించారు. ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం నరేశ్ మాట్లాడారు. భవ్య తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భువనగిరి హాస్టల్‌లో భవ్య, వైష్ణవిలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివ, ప్రశాంత్, వినయ్, ప్రసాద్, ప్రమోద్, రాజేశ్ పాల్గొన్నారు.

బండి సంజయ్ యాత్రలో కౌన్సిలర్



నర్సంపేట రూరల్ : పట్టణంలోని రెండో వార్డు కౌన్సిలర్ జుర్రు రాజుయాదవ్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌ను కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో చేపట్టిన ప్రజాహిత యాత్రలో శనివారం కలిశారు. పలు అంశాలపై చర్చించారు. సంజయ్‌తోపాటుపాదయాత్రలో పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎస్సైగా లింగారెడ్డి



రాయపర్తి : స్థానిక పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్సైగా మేకల లింగారెడ్డి శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన దేశిని విజయ్‌కుమార్ శిక్షణ కోసం లక్నో వెళ్లారు. ఈ క్రమంలోనే సెకండ్ ఎస్సైగా పని చేస్తున్న లింగారెడ్డి ఇన్‌చార్జ్ ఎస్సైగా విధులు నిర్వర్తించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, విధి నిర్వహణలో సహకరించాలని లింగారెడ్డి ప్రజలను కోరారు.

కలశ బియ్యం సేకరణ ప్రారంభం



కలశ బియ్యం సేకరణ ప్రారంభిస్తున్న అర్చకుడు

నర్సంపేట : సమతా దీక్షలో భాగంగా పట్టణంలోని శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు, వికాస తరంగిణి బాధ్యులు కలశాలు, శ్రీరామానుజుల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కలశ బియ్యం సేకరణను అర్చకులు రామాచార్యులు శ్రీకర్, శ్రీవిద్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి అధ్యక్షుడు ఎంవీ.కృష్ణారావు, కార్యదర్శి దాస్యం రంగనాథస్వామి, యతిపతి శ్రీధర్, చల్లా వెంకటరెడ్డి, వేమిశెట్టి శ్రీనివాస్ బియ్యం సేకరించారు. అనంతరం నగర సంకీర్తన నిర్వహించారు. కలశాలను స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీరామాలయం, శివాంజనేయస్వామి, ద్వారకపేట వేణుగోపాలస్వామి, అశోక్‌నగర్ రామాలయాల్లో భద్రపర్చినట్లు వికాస తరంగిణి అధ్యక్షుడు కృష్ణారావు తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు బియ్యపు గింజలను ఏరి కలశాల్లో వేయొచ్చని చెప్పారు. కార్యదర్శి రంగనాథస్వామి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బియ్యం సేకరణ కోసం కార్యక్రమం చేపడతామన్నారు. కార్యక్రమంలో కోట శ్రీనివాస్, వికాస తరంగిణి బాధ్యులు రేణుక, శిరీశ, శ్రీలక్ష్మి, రమ, కల్పన, శైలజ, సంధ్య, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ‘రగ్బీ’కి విద్యార్థిని ఎంపిక



దుగ్గొండి : కీర్తనను అభినందిస్తున్న ఎస్ఓ

దుగ్గొండి : మల్లంపల్లి కేజీబీవీ విద్యార్థిని ఈనెల 13, 14 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని పలాజ్ జిల్లా గాంధీనగర్ ఐఐటీ కళాశాలలో జరగనున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఓ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కీర్తనను ఎస్ఓ శనివారం అభినందించి మాట్లాడారు. కీర్తన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ లావణ్య, ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, పుష్పలత, స్రవంతి, సంధ్య, రాధిక, కవిత, రమ్య తదితరులు అభినందించారు.

జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో విద్యార్థిని ప్రతిభ

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని అనుమాండ్ల భార్గవి జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి సాధించినట్లు హెచ్ఎం జయ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భార్గవిని శనివారం ఆమె అభినందించి మాట్లాడారు. కేవలం రూ.350తో గైడ్ టీచర్ బాలాజీరావు సహకారంతో బహుళ ఉపయోగాల టేబుల్(ఇన్నోవేటివ్ మల్టీపర్పస్ అడ్జస్టబుల్ టేబుల్) తయారు చేసి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని అందుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోశ్‌కుమార్, ఉదయ్‌కుమార్, మమత, మాధవి, సుందర్, మురళి, రవీందర్, మోహన్‌రావు, కృష్ణ, జాహెద్, ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థులకు యుక్త వయసు కీలకం



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న బాధ్యులు

ఖానాపురం : విద్యార్థులకు యుక్త వయస్సు కీలకమని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ తెలిపారు. మండలంలోని అశోక్‌నగర్‌లోని కేజీబీవీలో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ×మిషన్ విద్య విజ్ఞాన్ సేవꀀలో భాగంగా శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన దిశగా పాటుపడాలని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. చదువులోనే బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ మేనక, ఫౌండేషన్ బాధ్యులు వినోద్, మంజు, స్వరూప, ప్రగతి, అశ్విని, నిరోశ, విజయ, శిరీశ, ఈశ్వరి, అన్నపూర్ణ, నిర్మల, మమత, శారద, రాధిక పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలన సామాజిక బాధ్యత



ఫ్లెక్సీ, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రతన్‌సింగ్

నర్సంపేట : ప్లాస్టిక్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఠాకూర్ రతన్‌సింగ్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ అభివర్ణించారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మేడారానికి దారి చూపే ఫ్లెక్సీని, ప్లాస్టిక్ రహిత మేడారానికి సంబంధించిన కరపత్రాలను శనివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలోని ప్రతీఒక్కరు ప్లాస్టిక్ నిర్మూలనకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, స్వయంకృషి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ ప్రతినిధి కోట డేవిడ్, వినియోగదారుల ఫోరం నాయకుడు నాగెల్లి సారంగంగౌడ్, కన్స్యూమర్ ఫోరం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మైస వసంత, యూత్ ప్రెసిడెంట్ ఎర్రబెయిన కిషన్, తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి



కార్యదర్శికి బ్రోచర్ అందజేస్తున్న కుమారస్వామి

వర్ధన్నపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతోందని బీజేపీ జిల్లా కోకన్వీనర్, మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి తెలిపారు. ‘గావ్ చలో అభియాన్’లో భాగంగా మండలంలోని కొత్తపల్లిలో ఆయన ఆధ్వర్యంలోని బృందం శనివారం ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై బ్రోచర్లను అందిస్తూ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తోందని చెప్పారు. పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకుని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్ను అనిత రాములు, ఆశావర్కర్ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న భాగ్యలక్ష్మి

పర్వతగిరి : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటరెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను వారు శనివారం సందర్శించారు. విద్యార్థులకు విద్య, క్రమశిక్షణ, తదితర అంశాలపై సూచనలు చేశారు. పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో ప్రణాళికాయుతంగా చదవాలని చెప్పారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, ఇతర మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారి కె.రవికుమార్, సిబ్బంది జి.సంతోశ్, రాజు, సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.